




ఆటో స్టాండ్ ప్రారంభం

ప్రజాశక్తి -నెల్లూరు :రూరల్ ప్రాంతంలోని 32 డివిజన్ డైకస్ రోడ్ సెంటర్లో జిల్లా ఆటో కార్మిక సంఘం సిఐటియు నూతన ఆటో స్టాండ్ ను ఆటో కార్మిక సంఘం రూరల్ కార్యదర్శి ఎం సుధాకర్ ప్రారంభించారు. సిఐటియు రూరల్ అధ్యక్ష కార్యదర్శులు కొండా ప్రసాద్ కట్ట పెంచల నరసయ్య మాట్లాడుతూ ఆటో కార్మికులు తమ సమస్యల పరిష్కారం కోసం ఐక్యత పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు పోలీసు అర్బిడ వేదింపులు అరికట్టాలని ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి ఈఎస్ఐ పీఎఫ్ సౌకర్యాలు కల్పించాలని ఎఫ్సీలు ప్రైవేట్ ఏజెన్సీలకి ఇవ్వడాన్ని సెన్సార్ పద్ధతిని రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 32 డివిజన్ సిపిఎం శాఖ కార్యదర్శి ఎస్కే ఖలీల్ ఆటో స్టాండ్ కార్యదర్శి షేక్ షాన్ వాజ్ అధ్యక్షులు సిద్దయ్య సిపిఎం రూరల్ కమిటీ సభ్యులు డి సంపత్ కుమార్ బి నాగేశ్వర్రెడ్డి ఎస్కె హమీద్ కే కృష్ణమూర్తి ఉన్నారు.


ఆటో స్టాండ్ను ప్రారంభిస్తున్న నాయకులు

మహానాడుకు తరలిరండి..!

ఆత్మకూరు నుంచి 10 వేల మంది - మంత్రి ఆనం రామనారాయణరెడ్డి

ప్రజాశక్తి -నెల్లూరు ప్రతినిధి

కడప లో ఈనెల 27, 28 29 తేదీల్లో తెలుగుదేశం పార్టీ ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న మహానాడుకు ఆత్మకూరు నియోజకవర్గం నుంచి భారీ సంఖ్యలో తెలుగుదేశం పార్టీ, నాయకులు, కార్యకర్తలు, నందమూరి తారక రామారావు అభిమానులు పాల్గొనాలని మంత్రి ఆనం రామ నారాయణరెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం ఆయన తన నివాసంలో ముఖ్యనాయకులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడారు మహానాడుకు వచ్చే కార్యకర్తలకు అవసరమైన రవాణా, వసతి, భద్రత, ఆహారం వంటి అన్ని ఏర్పాట్లను ముందుగానే సమన్వయంతో ఏర్పాటు చేసుకోవాలని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి నేతలకు సూచించారు. మొదటి, రెండో రోజు డెలిగేట్స్‌గా ముఖ్య పార్టీ ప్రతినిధులు మాత్రమే హాజరవుతారన్నారు. మూడో రోజు భారీ బహిరంగ సభ జరుగుతుందని మంత్రి ఆనం తెలిపారు. మహానాడు అంటే మూడు రోజులు పాటు ఆంధ్రప్రదేశ్లో జరిగే పసుపు పండగ లాంటిదన్నారు. భారీ స్థాయిలో జరుగుతున్నటువంటి ఈ పసుపు పండగలో ఆత్మకూరు నియోజకవర్గం నేతలు పెద్ద ఎత్తున భాగస్వామ్యం ఉంటున్నందుకు.. ఆనందంగా ఉందని మంత్రి తెలిపారు. మహానాడు కు ఆత్మకూరు నియోజకవర్గం నుంచి ప్రతి కార్యకర్త భాగస్వామ్యం కీలకం అనే విషయాన్ని మంత్రి స్పష్టం చేశారు. ప్రతి గ్రామం నుంచి కార్యకర్తలు మహానాడులో విరివిగా పాల్గొనాలని, వారి తరలింపుకు వాహనాల ఏర్పాట్లు, మార్గదర్శకాలు, సమన్వయ బందాల నియామకం వంటి అంశాలపై నేతలతో చర్చించారు. కడపలో జరిగే మహానాడు ను ఆత్మకూరు నియోజకవర్గం నుంచి అధిక సంఖ్యలో పాల్గొనేటట్లు చేసేందుకు ప్రతి ఒక్కరూ కషి చేయాలని, ఇది పార్టీ ప్రతిష్ఠకు ఎంతో కీలకం అని మంత్రి తెలిపారు. ఈ వ ం వ ా నా డ ు లో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు దశ నిర్దేశించడం జరుగుతుందని మంత్రి తెలిపారు. ఈ మహానాడుకు ఆత్మకూరు నియోజకవర్గం నుంచి తెలుగుదేశం పార్టీ కార్యకర్తలను అభిమానులను నియోజకవర్గ స్థాయి నాయకులను పేరుపేరునా ఆహ్వానిస్తున్నట్లు మంత్రి తెలిపారు..ఈ సమావేశంలో మంత్రి కొండపల్లి శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.



మీడియాతో మాట్లాడుతోన్న ఆనం రామనారాయణరెడ్డి



పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి -నెల్లూరు

జూన్ 2న ఇళ్ల స్థలాలపై కలెక్టరేట్ వద్ద జరిగే ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి దామా అంకయ్య పిలుపునిచ్చారు. సంతపేటలోని సిపిఐ కార్యాలయంలో విలేకర్ల సమావేశం నిర్వహించి వాల్ పోస్టర్లు ఆవిష్కరించారు. సిపిఐ జిల్లా కార్యదర్శి దామా అంకయ్య మాట్లాడుతూ టిడిపి అధికారంలోకి రాకముందు నిరుపేదలకు గ్రామాల్లో మూడు సెంట్లు, పట్టణాల్లో రెండు సెంట్లు పేదలకు భూమి కేటాయించి ఇల్లు నిర్మాణానికి 5 లక్షల రూపాయలు ఎన్నికల ముందు హామీ ఇచ్చారన్నారు. అయితే అధికారం చేపట్టి దాదాపు సంవత్సరం పూర్తి అయినప్పటికీ ఎక్కడ కూడా ఇళ్ల స్థలాలు ఇచ్చిన దాఖలాలు లేవన్నారు. సూపర్ సిక్స్ అమలు చేయాలి ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు చేయాలి ప్రజా సమస్యల పైన ధర్నా చేస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో సిపిఐ నగర సహాయ కార్యదర్శి సయ్యద్ సిరాజ్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు షానవాజ్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి నంది పోగు రమణయ్య, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సురేష్, కొండలరావు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



కేక్ కట్ చేస్తున్న ఎంఎల్ శ్రీ ఇంటూరి,దామా

మల్లేశ్వరరావు జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-కందుకూరు

కందుకూరు పట్టణంలోని టిడిపి కార్యాలయంలో ఆదివారం కందుకూరు పట్టణ టిడిపి అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కేక్ కటింగ్ కార్యక్రమంలో ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొని దామా మల్లేశ్వరరావు కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. కందుకూరు మండల పార్టీ అధ్యక్షులు నార్నే రోశయ్య, గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు వలేటివారిపాలెం మండల పార్టీ అధ్యక్షుడు మాదాల లక్ష్మీనరసింహం, కందుకూరు పట్టణ తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షులు పిడికిటి వెంకటేశ్వర్లు, పట్టణ ప్రధాన కార్యదర్శి ముచ్చు శ్రీనివాసరావు, చదలవాడ కొండయ్య, వడ్డెళ్ళ రవిచంద్ర, నరేంద్ర, కొత్తూరు వెంకట సుధాకర్, షేక్ రూబీ పాల్గొన్నారు.


పుస్తక పఠనంలో విద్యార్థులు

వేసవి శిక్షణ శిబిరం

ప్రజాశక్తి-కందుకూరు

కందుకూరు శాఖ గ్రంథాలయంలో ఆదివారం వేసవి శిక్షణ తరగతులు కొనసాగాయి. విద్యార్థులకు నీతి కథలు చదివించడం, చెప్పించారు. క్విజ్ పోటీ నిర్వహించారు. ఈ కార్యకంలో గ్రంథ పాలకురాలు, పి.నాగరాజని పాల్గొన్నారు.

అధికార పార్టీ నేత ఆక్రమణ

తొలగించిన అధికారులు

ప్రజాశక్తి -నెల్లూరు

నగర కార్పొరేషన్ పరిధిలోని 11వ డివిజన్ ఎన్టీఆర్ నగర్ రాయపుపాలెం అనుకోని ఉన్న సర్వే నెంబర్... 515/3 6.50 ఎకరాల స్థలం ఇందులో కొంత ఇరిగేషన్ స్థలం ఉంది. అందులో కొంత వైసిపి అధికారంలోకి ఉన్నప్పుడుకార్పొరేటర్ కిన్నెర. ప్రసాద్ ఆక్రమణ చేసి ఇళ్ల నిర్మించి అమ్మకాలు చేశారు. వైసీపీ అదే స్దలంలో మిగిలిన స్థలంలో గతం వారం కిందట 50 అంకణాల కబ్జా చేసి పిల్లర్స్ వేసి ఇళ్లు నిర్మాణానికి సిద్ధమయ్యారు. స్థానికులు కార్పొరేషన్ కమిషనర్ నందన్ దష్టికి తీసుకెళ్లారు. ఆదివారం ఉదయం కమిషనర్ నందన్. కార్పొరేషన్ సిబ్బంది జెసిబి సహాయంతో అక్రమాలను తొలగించారు.

మత సామరస్యం, దేశ సమగ్రత పరిరక్షణ కోరుతూ..

సిపిఎం ఆధ్వర్యంలో.. సమైక్యత యాత్రలు ప్రారంభం



32వ డివిజన్‌లో..

ప్రజాశక్తి -నెల్లూరు

మతసామరస్యం, దేశ సమగ్రత పరిరక్షణ కోసం కోరుతూ సిపిఎంనెల్లూరు రూరల్ కమిటీ ఆధ్వర్యంలో 32వ డివిజన్‌లో సమైక్యత యాత్రలు ప్రారంభమైయ్యాయి. ఈ సందర్భంగా సిపిఎం, రూరల్ కార్యదర్శి కొండా ప్రసాద్ కె పెంచల నరసయ్య మాట్లాడారు. 2025 ఏప్రిల్ 22న జమ్మూకాశ్మీర్‌లోని పహల్గామ్‌లో 26 మంది పర్యాట కులను ఉగ్రవాదులు అత్యంత దారుణంగా బలిగున్నారు. ఉగ్రదాడిని ఖండించడంలో దేశ ప్రజానీకం ప్రదర్శించిన ఐక్యత, సమైక్యత స్ఫూర్తికి నిదర్శనమన్నారు. ఉగ్ర దాడిలో విశాఖకు చెందిన చంద్రమోహన్, నెల్లూరు వాసిమధుసూదన్ మరణించడం బాధా కరమన్నారు. 26 మంది ప్రాణాలు తీసిన ఉగ్రవాదులను త్వరితగతిన పట్టుకుని శిక్షించా లన్నారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మధ్య వర్తిత్వం పేరుతో భారత దేశ సార్వభౌమత్వాన్ని దెబ్బతీసే విధంగా వ్యవహరిస్తున్న కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అమెరికా పాత్రపై పెదవి విప్పకపోవడం శోచనీయమన్నారు.దేశం సంక్లిష్ట పరిస్థితిని ఎదుర్కొంటుందని, ఉగ్రవాదం పేరుతో హిందూ, ముస్లిముల మధ్య విద్వేషాలను రెచ్చగొడు తున్నారని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో ఎస్కే ఖలీల్ డి సంపత్ బి నాగేశ్వర్ రెడ్డి ఎం సుధాకర్ ఎస్.కె హమీద్ ఎస్ కే శాన్వాస్ ఇక్బాల్ అన్వర్ ఖాదర్ కరిముల్లా మహేష్ మల్లీ పాల్గొ న్నారు.

23వ డివిజన్‌లో..

మతసామరస్యం, దేశ సమగ్రత పరిరక్షణ కోరుతూ సిపిఎంఆధ్వర్యంలో జరిగే సమైక్యత యాత్రలో భాగంగా నెల్లూరు రూరల్ 23వ డివిజన్ పడారుపల్లి సుందరయ్య నగర్ సిపిఎం శాఖల ఆధ్వర్యంలో సుందరయ్య నగర్ ఏబి బ్లాక్ సెంటర్ నుండి సమైక్యత యాత్ర ప్రారంభించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పర్యాటకుల భద్రతకు ముందస్తుగా చర్యలు తీసుకుని ఉంటే 26 మంది ప్రాణాలు కోల్పోయేవారు కాదు అన్నారు. నెల్లూరు రూరల్ సిపిఎం శాఖ కార్యదర్శి కొండా ప్రసాద్ రూరల్ సిపిఎం శాఖ కార్యదర్శి వర్గ సభ్యులు కె పెంచల నరసయ్య గారు సిపిఎం రూరల్ కమిటీ సభ్యులు ఒంగోలు సుధీర్ గారు షాహినా బేగం గారు సీనియర్ వీర్ల శ్రీనివాసులు సిపిఎం పడారుపల్లి శాఖ కార్యదర్శి కాకు కామయ్య గారు పార్టీ సభ్యులు డి చిన్నయ్య బి మురళీమోహన్ జి సునీల్ కాకు సుధాకర్ జి వెంకటేశ్వర్లు మహిళా సభ్యులు కే యాదవల్లి షేక్ రిజ్వానా యువజన సంఘం నాయకులు సుబ్రహ్మణ్యం రవి మిధున్ వినయ్ తేజ పాల్గొన్నారు.

36, 37 డివిజన్‌లలో..


తోటపల్లి గూడురు మండలంలో..

36, 37 డివిజన్ల శాఖల పరిధిలోని క్రాంతి నగర్, బొల్లినేని సెంటర్ నుండి సమైక్యతాయాత్రలు నిర్వహించారు. సిపిఎం రూరల్ కార్యదర్శి కొండ ప్రసాద్ మాట్లాడారు. ఉగ్రదాడులను ఎదుర్కోవడంలో ప్రజలు ఐక్యంగా ఉండాలన్నారు. సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కే. పెంచల నరసయ్య, 36, 37 డివిజన్ శాఖా కార్యదర్శులు నందిపాటి మాలకొండయ్య, వి ఆర్ రావు, నాయకులు శంకరయ్య, రమణయ్య, సుజాతమ్మ, గయాజ్, రాజ్య కళ, భాష, రాజు ఉన్నారు.

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

ఏప్రిల్ 22న పహల్గామ్‌లో పర్యాటకులపై ఉగ్రవాదులుపాశవి కంగా కాల్పులు జరిపి 26 మంది ప్రాణాలు బలిగొన్నారని, ఈ ఉగ్ర దాడిని ఖండించడంలో దేశ ప్రజానీకం ప్రదర్శించిన సమైక్యత స్ఫూర్తి అభినందనీయమని సిపిఎం జి ల్లా కమిటీ సభ్యులు దుగ్గిరాల అన్నపూర్ణమ్మ పేర్కొన్నారు. సిపిఎం ఆధ్వర్యంలో ఆదివారం తోటపల్లి గూడూరు మండలం ఇస్కపాలెం సిపిఎం శాఖ కార్యదర్శి బండి శౌ రి ఆధ్వర్యంలో సమైక్యతా యాత్రలో కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ యాత్రలో అన్నపూర్ణమ్మ మాట్లాడారు. ఉగ్ర దాడి ని ఖండించడంలో దేశ ప్రజానీకం ప్రదర్శిం చిన ఐక్యతా స్ఫూర్తి అభినందనీయ మన్నారు. ఉగ్రవాదాన్ని ఎదుర్కోవడంలో అపో హలకు తావులకుండా ప్రజలు ఐక్యంగా ఉండాలన్నారు. సిపిఎం టి పి గూడూరు మండల కార్యదర్శి ఈ పూరు లక్ష్మయ్య సిఐటియు మండల కార్యదర్శి మారు బోయిన రాజా మాట్లాడారు. మత సామరస్యాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రజలపై ఉందన్నారు. యుద్ధోన్మాదానికి వ్యతిరేకంగా, మతసామరస్యం, దేశ సమైక్యత, రాజ్యాం గ పరిరక్షణ కోసం ముందుకు రావాలని వారు పిలుపునిచ్చారు. మండల కమిటీ సభ్యులు ఇ నమాల కొండయ్య, మోచర్ల రాధయ్య, కాల్తిరెడ్డి రమణ మ్మ, కందిపాటి రమణమ్మ, నరుకూరు సెంటర్ ఆటో యూనియన్ అధ్యక్షులు నాశిన పరశురామయ్య, బొ చ్చు వెంకటసుబ్బయ్య, జానకయ్య ఉన్నారు.



23వ డివిజన్‌లో..

నవలాకులతోటలో..నవలాకులతోట 1,2 డివిజన్ లో సిపిఎం ఆధ్వర్యంలో సమైక్యతా యాత్ర లు ప్రారంభం. ఈకార్యక్రమంలో పార్టీ సభ్యులు, ప్రజా సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



'కిమ్స్' సేవలు విస్తరించాలి : ఆనం

ఘనంగా సిల్వర్ జూబ్లీ వేడుకలు

ప్రజాశక్తి -నెల్లూరుప్రతినిధి

నెల్లూరు జిల్లాలో బొల్లినేని సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిని పతికేళ్ల కిందట ఏర్పాటు చేసిన దిగ్విజయంగా నిర్వహించడం సంతోషకరమైన విషయమని, వైద్యసేవలను మరింతగా విస్తరించాలని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి అన్నారు. ఆదివారం నగరంలోని కస్తూరిదేవి గార్డెన్‌లో కిమ్స్ సిల్వర్ జూబ్లీ వేడుకలను ఘనంగా నిర్వహించారు. బొల్లినేని సోదరులు తమ తల్లిదండ్రులు బొల్లినేని రమణయ్య, బొల్లినేని వెంకమ్మకల నెరవేరుస్తూ 2000 నెల్లూరులో ఆసుపత్రిని ప్రారంభించారన్నారు. నెల్లూరు జిల్లాలో ప్రతి ఒక్కరికి ఆధునికి వైద్యం అందుబాటులోకి తేవాలనే ఉద్దేశ్యంతో సొంత జిల్లా ప్రజల రుణం తీర్చుకునేలా బొల్లినేని బాస్కరరావు, బొల్లినేని కృష్ణయ్య, బొల్లినేని శీనయ్య ఈ సంస్థలకు ప్రాణం పోశారన్నారు. జిల్లాతోపాటు ఇతర ప్రాంతాల వారికి 22 రకాల సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందిస్తున్నారన్నారు. ఒక సంస్థ పాతిక సంవత్సరాలు దిగ్విజయంగా నిర్వహించడం గొప్ప విషయమన్నారు. బొల్లినేని సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో 250 పడకలతో 22 రకాల వైద్య సేవలు అందిస్తున్నారని తెలిపారు. బొల్లినేని బాస్కర్‌రావు మాట్లాడుతూ బొల్లినేని ఆసుపత్రిలో ఐసిసియు, ఎంఐసియు, ఎన్ఐసియు, సిటిఐసియు, న్యూరో ఐసియు, తోపాటు 15 డయాలసిస్ పరకరాలతో సేవలందిస్తున్నామన్నారు. 25 ఏళ్ల కాలంలో తమ ఆసుపత్రిలో 19.12 లక్షల మందికి ఒపి, 2.19 లక్షల మందికి ఐపి, చేర్చుకొని వైద్యం చేశామని, 1.16 లక్షల మందికి శస్త్ర చికిత్సలు విజయవంతంగా నిర్వహిం చామన్నారు. ఇందులో 7250 మంది గుండె వ్యాధులకు ఆపరేషన్లు చేశామన్నారు. ఆసుపత్రిలో కార్డియాలజీ, సిటి సర్జరీకి మంచి పేరు ఉందన్నారు. ఈ విభాగాల్లో ఐదు లక్షల మందికి ఒపి, 62 వేల మందికి ఐపి, 43 వేల మందికి ఆంజియో, స్టెంట్స్ అమర్చినట్లు తెలిపారు. బొల్లినేని ఆసుపత్రి వైద్య సేవలతోపాటు సమాజంలో వైద్య సేవలు అందించడం జరిగిందన్నారు. తమ సంస్థ తరుపున కడప, కావలి, డయాగ్నిస్టిక్ సెంటర్లు నిర్వహిస్తూమని, బొల్లినేని సొదరులం ఈ సంస్థను మరింత ముందుకు తీసుకెళు తామన్నారు. సిల్వర్ జూబ్లీ వేడుకల్లో ఎంపిలు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, బీద మస్తాన్‌రావు, ఎంఎల్‌ఎలు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, కావ్య కృష్ణారెడ్డి, కె. రామకృష్ణ, పాశం సునీల్‌కుమార్, కాకర్ల సురేష్, ఇంటూరి నాగేశ్వరరావు, నెలవల విజయశ్రీ , బొల్లినేని కృష్ణయ్య, బొల్లినేని శీనయ్య, గిరి నాయుడు పాల్గొన్నారు.



విఆర్ఎల రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

ప్రజాశక్తి -నెల్లూరు

విఆర్ఎల రాష్ట్ర మహాసభలు పల్నాడు జిల్లాలోని సత్తెనపల్లిలో జూన్ 6న జరుగుతాయని, వాటిని జయప్రదం చేయాలని గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం (విఆర్ఎ) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బంధగీ సాహెబ్ తెలిపారు. ఆదివారం గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సిఐటియు జిల్లా కార్యాలయంలో భాస్కర్ అధ్యక్షతన జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన సాహెబ్ మాట్లాడుతూ మహాసభలలో వీఆర్ఏల సమస్యలపై చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తామని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే వీఆర్ఏల సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. వీఆర్ఏలకు కనీస వేతనం 26,000 జీతం ఇవ్వాలని, నామినీలుగా పనిచేస్తున్న వారిని వీఆర్ఏలుగా గుర్తించాలని, అర్హులైన వారికి ప్రమోషన్స్ కల్పించాలని డిమాండ్ చేశారు. వీఆర్ఏల సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు కే. పెంచల నరసయ్య, నాయకులు లచ్చయ్య, భాస్కర్, సుబ్బయ్య, ఓబులేసు, షమీం, సీతమ్మ, చంద్రమౌళి పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న బంధగి సాహెబ్

మాజీ మంత్రి 'కాకాణి' అరెస్ట్..!

-బెంగుళూరులో అదుపులోకి తీసుకున్న పోలీసులు
-నేడు కోర్టులో హాజరు
-45 రోజులుగా అజ్ఞాతంలోనే..
-వైసిపి ముఖ్యనేతల భేటి

ప్రజాశక్తి -నెల్లూరు ప్రతినిధి


మాజీ మంత్రి, వైసిపి జిల్లా అధ్యక్షులు కాకాణి గోవర్ధన్‌రెడ్డిని పోలీసులు ఆదివారం బెంగుళూరు అదుపులోకి తీసుకున్నట్లు విశ్వసనీయ సమాచారం. పొదల కూరు మండలం, తాటిపర్తి సమీపంలో రుస్తుం మైన్ లో అక్రమంగా క్వార్జ్ తరలించడం, పేలుడు పదార్థాలు నిల్వ ఉంచడం కేసులో ఎ4 ముద్దాయిగా ఉన్న కాకాణి గోవర్ధన్ రెడ్డి పై పొదలకూరు పోలీస్ స్టేషన్లో కేసు నమోదైంది. ఈ కేసులో కాకాని గోవర్ధన్‌రెడ్డికి నెల్లూరు రూరల్ డిఎస్పి శ్రీనివాసరావు పేరుతో హైదరాబాద్‌లో ఉన్న కాకాణికి మూడు సార్లు నోటీసులు జారీ చేశారు. ముందస్తు బెయిల్ కోసం హైకోర్టులో మార్చి 20 నుంచి ప్రయత్నాలు చేశారు. మూడు సార్లు హైకోర్టు బెయిల్ పిటిషన్ విచారణను వాయిదా వేసింది. చివరికి బెయిల్ నిరాకరించింది. ఆ తర్వాత బెయిల్ ఫిటిషన్‌ను సుప్రింకోర్టులో వేశారు. విచారణా ంతరం బెయిల్ ఇవ్వడం కదరదని సుప్రింకోర్టు తేల్చి చెప్పింది. కాకాణి ఇంటిని వదలి 45 రోజులుగా అజ్ఞాతంలోనే ఉన్నారు. ఆయనను అరెస్ట్ చేయడానికి నెల్లూరు జిల్లా పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. హైదరాబాద్, బెంగళూరు, శ్రీలంక,తోపాటు రాష్ట్రంలోని అనేక ప్రాంతాల్లో గాలింపు చర్యలు చేపట్టారు. కాకాని గోవర్ధన్ రెడ్డిని అరెస్టు చేసేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తున్న కాకాణిని ఆచూకీ తెలియక పోవడంతో దేశం వదలి వెళ్లకుండా ప్రభుత్వం లుక్ అవుట్ నోటీసులు కూడా జారీ చేసింది, కాకాణి అరెస్ట్ చేసేందుకు పోలీసు బందాలు ఉమ్మడి తెలుగు రాష్ట్రాలతో పాటు తమిళనాడు కర్ణాటకలో తీవ్రంగా గాలిస్తున్న నేపథ్యంలో ఆయన బెంగళూరులో ఉన్నారన్న సమాచారం అందుకున్న పోలీసు ప్రత్యేక బృందాలు బెంగళూరు వెళ్లి ఆదివారం మధ్యాహ్నం అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. ఈ విషయంపై పోలీసులు స్పష్టమైన సమచారం ఇవ్వలేదు. ఆదివారం రాత్రికి ఆయనను పోలీసు ట్రైనింగ్ సెంటర్‌కు తీసుకొచ్చినట్లు తెలిసింది. సోమవారం కోర్టులో హాజరుపరచనున్నారు. కాకాణి అరెస్ట్ నేపథ్యంలో పోలీసులు బందోబస్తు ఏర్పాట్లు చేశారు. కాకాణి నివాసం వద్ద వైసిపి జిల్లా కార్యాలయంలో ఆపార్టీ నేతలు, కార్యకర్తలు ప్రత్యేకంగా బేటి అయ్యారు. మాజీ మంత్రి పి. అనిల్‌కుమార్‌యాదవ్ . ఎంఎల్సి పి, చంద్రశేఖర్‌రెడ్డి, మేరిగ మురళి, మాజీ ఎంఎల్ఎ కలివేటి సంజీవయ్య, ఆనం విజయకుమార్‌రెడ్డి తోపాటు ఆపార్టీ నాయ కులు, కార్యకర్తలు ఆదివారంరాత్రి పోదలకూరు రోడ్డులోని పార్టీ కార్యాలయాలనికి చేరుకున్నారు. భవిష్యత్ కార్యచరణపై చర్చలు జరిపారు. నేడు కోర్టుకు హాజరుపరుచనున్న నేపథ్యంలో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు.


కాకాణి గోవర్ధన్‌రెడ్డి

మెరిట్ స్కాలర్‌షిప్ టెస్ట్‌కు విశేష స్పందన

ప్రజాశక్తి-కందుకూరు

విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసి వారు ఉన్నత శిఖరాలు అధిరోహించడమే ప్రధాన లక్ష్యంగా శ్రీ గౌతమ్ ఒలంపియాడ్ స్కూల్ లో ఆదివారం నిర్వహించిన మెరిట్ స్కాలర్షిప్ టెస్ట్ కు విశేష స్పందన లభించినట్లు ఆ పాఠశాల చైర్మన్ పాలడుగు శ్రీనివాసులు తెలిపారు. శ్రీనివాసులు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో విద్యార్థులను పోటీ పరీక్షలకు సన్నద్ధం చేయడమే ఈ టాలెంట్ టెస్ట్ ముఖ్య ఉద్దేశ్యమని పేర్కొన్నారు.ఈ టెస్ట్‌లో 95 కు పైగా మార్కులు సాధించిన విద్యార్థులకు 100శాతం స్కూల్ ఫీజులో రాయితీ ఇవ్వనున్నట్లు తెలిపారు. అలాగే 90 కు పైగా మార్కులు సాధించిన విద్యార్థులకు 75 శాతం, 80 కు పైగా మార్కులు సాధించిన విద్యార్థులకు 50 శాతం, 75 పైగా మార్కులు సాధించిన విద్యార్థులకు 25శాతం స్కూల్ ఫీజులో రాయితీ ఇవ్వనున్నట్లు తెలిపారు. త్వరలో పరీక్షా ఫలితాలను తెలియజేసి విజేతలకు రాయితీలు ప్రకటిస్తామన్నారు. పాఠశాల డైరెక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ మెరిట్ స్కాలర్షిప్ టెస్ట్ లో ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థులను ఆయన మెచ్చుకున్నారు. ఈ టెస్ట్ నిర్వహణలో సహకరించిన ఉపాధ్యాయ బందానికి, విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పాఠశాల కరస్పాండెంట్ మద్దిరాల మాలకొండయ్య ఆధ్వర్యంలో జరిగిన మెరిట్ స్కాలర్‌షిప్ టెస్ట్‌లో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


పరీక్ష రాస్తున్న విద్యార్థులు

నేరాల నివారణకు చర్యలు

ప్రజాశక్తి-కందుకూరు : ప్రజలు నేరాలు పట్ల అవగాహన కలిగి ఉండి అప్రమత్తంగా ఉండాలని కందుకూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ కె వెంకటేశ్వరరావు చెప్పారు .కందుకూరు మండలం మహాదేవపురం గ్రామాన్ని సిఐ వెంకటేశ్వరరావు ఆదివారం సందర్శించారు. ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ దొంగతనాలు ,రోడ్డు ప్రమాదాల పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు. మహిళలకు సంబంధించిన విషయాలలో జాగ్రత్తగా ఉండాలన్నారు. నేరాలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని, సామాజిక విషయాల్లో అందరూ అవగాహనతో ఉండాలన్నారు.

కందుకూరులో మోస్తరు వర్షం

ప్రజాశక్తి-కందుకూరు :కందుకూరు ప్రాంతంలో గత రెండు రోజులుగా మోస్తరు వర్షం కురుస్తోంది. శనివారం రాత్రి మొదలైన వర్షం ఆదివారం దాకా కురిసింది .ఋతుపవనాలు కేరళను తాకిన వెంటనే కందుకూరు ప్రాంతంలోవర్షాలు కురుస్తున్నాయి. ఈ నెలలో అప్పుడప్పుడు వర్షాలు కురుస్తూనే ఉన్నాయి. వర్షాలు కురవడంతో ఎండల తీవ్రత తగ్గి వాతావరణం చల్లబడింది. వర్షాలు కొనసాగే పరిస్థితి కనిపిస్తుంది.

అగ్రిగోల్డ్ కస్టమర్స్ సమావేశం

ప్రజాశక్తి - కావలి

అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సమావేశం ఆదివారం 11 గంటలకి కావలి పరిధిలోని బాధితులతో సిపిఎం ఆఫీసులో సమావేశం జరిగింది. దానికి సుమారుగా 100 మందిపైగా బాధితులు హాజరయ్యారు. ఈ సమావేశంలో సిపిఎం నాయకులు టి.మాల్యాద్రి, నెల్లూరు జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు ఎస్.శంకరయ్య అసోసియేషన్ నాయకులు రాధయ్య, మాల్యాద్రి, సురేష్, మహేష్, శివ, తదితరులు పాల్గొన్నారు. అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు నాగేశ్వరావు ఆధ్వర్యంలో జరిగిన పోరాటం ఫలితంగా అగ్రిగోల్డ్ బాధితుల సమస్య పరిష్కారానికి ప్రభుత్వం ముందుకు వచ్చి రాష్ట్రస్థాయి కమిటీలు జిల్లాస్థాయి కమిటీలు వేసి అగ్రిగోల్డ్ ఆస్తుల వెరిఫికేషన్ ప్రక్రియని వేగవంతంగా చేస్తున్నందుకు, ఆదేవిధంగా స్పెషల్ కోర్టు కోసం ప్రయత్నాలు చేస్తున్నందుకు రాష్ట్ర అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెన్ట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ తరఫున కావలి బాధితుల తరఫున ప్రభుత్వానికి సిఐడి వాళ్లకి అభినందనలు తెలియజేస్తున్నామని, రాష్ట్ర అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి తిరుపతిరావు అన్నారు. ప్రభుత్వాలు పరిష్కరించకుండా కమిటీలు వేశారు. అవి కూడా పరిష్కారం ఉన్నాయి కదా అని అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ గాని దాని సభ్యులు గాని నిర్లక్ష్యంగా లేదని, ప్రభుత్వం ఈ సమస్య పరిష్కారం చేసేదాకా నిర్లక్ష్యం వహించిన అలసత్వం ప్రదర్శించిన మళ్లీ పోరాటం చేయడానికి సిద్ధంగా ఉన్నారని తెలియజేసే క్రమంలో ఈ సమావేశం జరిగింది.

యోగాతో ఆరోగ్యం



ప్రజాశక్తి-బిట్రగుంట : మారుతున్న కాలాన్ని బట్టి మానవ మనుగడకు యోగా చాలా అవసరమని ప్రభుత్వ ఆయుష్ ఆయుర్వేద డాక్టర్ కొర్ర చంద్రశేఖర్ పేర్కొన్నారు. యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ ఆయుష్ శాఖ వారి ఆధ్వర్యంలో ఆదివారం బిట్రగుంట వార్క్స్ అసోసియేషన్ క్రీడా మైదానంలో యోగా టీచర్ అరుణ యోగ క్లాసులను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఆయుష్ శాఖ వైద్య అధికారి డాక్టర్ కొర్ర చంద్రశేఖర్ మాట్లాడుతూ ఆధునిక యుగంలో మనుషుడు కాలంతో పాటు పరిగెత్తుతున్నాడని, సమస్త రుగ్మతల నుండి కోలుకోవడానికి యోగా ఎంతగానో ఉపయోగపడుతుందని, యోగా ప్రతిరోజు ఆచరించడం వలన ఒత్తిడి వల్ల బిపి, షుగర్, రకరకాల రోగాలు కంట్రోల్‌లో ఉంటాయని తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కార్యక్రమంలో భాగంగా రాష్ట్రమంతట యోగా క్లాసులు నిర్వహించేందుకు సన్నాహం చేస్తున్నారు. సీనియర్ జర్నలిస్ట్, కరాటే బ్లాక్ బెల్ట్ మాస్టర్ ఏసునుల ప్రభాకర్ రెడ్డి పిల్లలకు కరాటే క్లాస్ లను నిర్వహించారు. కార్యక్రమంలో బిట్రగుంట వార్క్స్ అసోసియేషన్ అధ్యక్షుడు బర్నాడ్, గౌరవ అధ్యక్షులు నూకసాని శ్రీనివాసులు, మాజీ అధ్యక్షులు స్వర్ణ, అసోసియేషన్ ఫౌండర్ కందుకూరి శ్రీనివాసులు, అసోసియేషన్ సభ్యులు పిల్లి జీవన కుమార్, సత్యం, మన్నం శ్రీనివాసులు, కరా మాస్టర్ రవి గన్, శేఖర్, జలాని, మురళి,సీనియర్ జర్నలిస్ట్ ప్రభాకర్ రెడ్డి, వార్క్స్ అసోసియేషన్ సభ్యులు రైల్వే విశ్రాంతి ఉద్యోగులు, ఆర్మీ విశ్రాంతి ఉద్యోగులు, పిల్లలు, మహిళలు పాల్గొన్నారు.

ఘనంగా గంధ మహోత్సవం

ప్రజాశక్తి-ఎఎస్‌పేట : అనుమసముద్రం గ్రామ పంచాయతీలో వెలసియున్న సిద్దిక్ బాబా గంధ మహోత్సవం మూడు రోజులపాటు నిర్వహించారు. ఈ గంధ మహోత్సవంలో మొదటిరోజు గంధమహోత్సవం, రెండవ రోజు దీపారాధన, మూడవరోజు తహలీల్ నిర్వహించారు. కార్యక్రమంలో భక్తులు వేలాదిగా పాల్గొని, దర్గాలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం భక్తులకు గంధాన్ని పంపిణీ చేశారు. కార్యక్రమంలో దర్గా నిర్వాహకులు సయ్యద్ జమీర్, దర్గా కమిటీ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

ఎంఎల్ఎ ప్రకటనపై హర్షం

ప్రజాశక్తి-బిట్రగుంట : నెల్లూరులో జరిగిన నెల్లూరు పార్లమెంటు మినీ మహానాడులో కావలి ఎంఎల్ఎ కావ్య కృష్ణారెడ్డి బిట్రగుంటలో ఎంఎల్ఎ మళ్లీ మోడల్ లాజిస్టిక్ పార్క్, కేంద్రీయ విద్యాలయం కోసం 27, 28, 29 కడపలో జరిగే మహానాడులో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు తీర్మానం ఇవ్వడం జరుగుతుందని ఎంఎల్ఎ ప్రకటించడంతో బిట్రగుంట ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని బోగోలు మండల అధ్యక్షుడు మాలేపాటి నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఈ సందర్భంగా మండల టిడిపి అధ్యక్షుడు మాలేపాటి నాగేశ్వరరావు మాట్లాడుతూ బ్రిటిష్ పాలకుల హయాంలో ఒక వెలుగు వెలిగిన బిట్రగుంట రైల్వే స్టేషన్ నేడు కరెంటు ఇంజన్ల రాకతో కనుమరుగైపోయిందన్నారు. బిట్రగుంటలో దాదాపు 950 ఎకరాలు పైబడి ఉన్న రైల్వే స్థలం నిరుపయోగంగా ఉన్నది ఆక్రమణకు గురై, కేంద్ర ప్రభుత్వాలు స్పందించి ఏదైనా ప్రాజెక్టుని స్థాపించి నిరుపయోగంగా ఉన్న స్థలాలను ఉపయోగంలోనికి తీసుకు రావడం వల్ల ఇక్కడ ఉన్న నిరుద్యోగులకు ఉపాధి దొరుకుతుందని కోరుతున్నారు. బిట్రగుంట పూర్వవైభవం తీసుకువచ్చే విధంగా కృషి చేయాలని కోరుతున్నారు.

సాయిబాబా మందిరం ఉత్సవాలు

ప్రజాశక్తి-బిట్రగుంట : బోగోలు మండలం కొండ బిట్రగుంట పంచాయతీ పాత బిట్రగుంటలో వెలసి ఉన్న శ్రీ షిరిడి సాయిబాబా మందిరంలో ఆదివారం పుణ్య శ్లోకదేవి అహిల్యా సాయి హోల్కర్ 300వ జయంతి ఉత్సవాలను ఆలయ వ్యవస్థాపకులు కట్టుబోయిన బ్రహ్మానందం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలను నిర్వహించగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమంలో విజయశ్రీ, కందికట్ల రాజేశ్వరి, సుధాకర్, శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి గుబ్బిశ్రీను కొండయ్య, తదితరులు పాల్గొన్నారు.

తోట ప్రణీత్‌కు సత్కారం



ప్రజాశక్తి-కావలి : బలిజ - కాపు సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఒంటరి మహిళ, తోట సూర్య కుమారుడు తోట ప్రణీత్ ఇటీవల విడుదలైన 10వ తరగతి (ఎస్.ఎస్.సి.) ఫలితాలలో 593/600 మార్కులు సాధించి, టౌన్ ఫస్ట్ నిలిచిన సందర్భంగా సంఘం అధ్యక్షులు తోట వెంకట సుబ్బయ్య అధ్యక్షతన ఆదివారం ఘనంగా సత్కరించారు. స్థానిక 'లేక్ వ్యూ' ఫంక్షన్ హాల్ లో జరిగిన ఈ కార్యక్రమానికి గౌరవ అతిథిగా హాజరైన నాగరాజశెట్టి గోపికిషన్, విద్యార్థిని ఘనంగా అభినందించారు. ఈ సందర్భంగా విద్యార్థికి రూ.25వేలు నగదును అందజేసి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా విద్యార్థి తోట ప్రణీత్ మాట్లాడుతూ తనను సత్కరించిన సంఘ సభ్యులకు, నిర్వాహకులకు ధన్యవాదాలు తెలిపారు. తాను ఐ.ఎ.ఎస్. చదవాలని ఆశ పడుతున్నాను. కార్యక్రమంలో బలిజ - కాపు సంక్షేమ సంఘం బాధ్యులు నున్నా సచ్చితానందం, నాగిశెట్టి శ్రీనివాసులు, నాగేశ్వరరావు, ఆకారపు వెంకయ్య, పసుపులేటి శ్రీనివాసులు, లెక్చరర్ ఏగలేటి వెంకటేశ్వర్లు, గరికల మాలకొండయ్య, మామిడాల మధు, యాదాల హరిబాబు, బచ్చు ప్రసాదరావు, తదితరులు పాల్గొన్నారు.

పోలేరమ్మకు పొంగళ్లు

ప్రజాశక్తి-కలిగిరి : మండలంలోని కృష్ణారెడ్డిపాలెం గ్రామంలో తల్లిబిడ్డి వారి పాలెం గ్రామస్తులు ఆదివారం ఎంతో భక్తి శ్రద్ధలతో గ్రామ దేవత పోలేరమ్మకు పొంగళ్లు పెట్టారు. గ్రామం నుంచి ఊరేగింపుగా పొంగళ్లు నెత్తిన పెట్టుకొని అమ్మవారి ఆలయానికి చేరుకొని పొంగళ్లు పెట్టారు. గ్రామ ప్రతి సంవత్సరం సీతారాముల వేడుక తర్వాత ఈ గ్రామంలో పోలేరమ్మ పొంగళ్ళు పెడతారు. పిల్లలు, పెద్దలు భారీసంఖ్యలో ఆలయానికి చేరుకొని అమ్మవారిని దర్శించుకున్నారు.

బైకు - ఆటో ఢీ

- ఒకరికి తీవ్రగాయాలు




ప్రజాశక్తి-వరికుంటపాడు : వేగంగా వెళుతున్న బైక్ - ఆటో వాహనాలు మలుపు వద్ద ప్రమాదవశాత్తు ఢీకొన్న ఘటనలో ద్విచక్ర వాహనంపై వెళ్తున్న కృష్ణంరాజు పల్లికి చెందిన రుద్రరాజు శ్రీనివాసులకు తీవ్ర గాయాలైన ఘటన ఆదివారం చోటుచేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. పామూరు నుంచి స్వగ్రామమైన కృష్ణంరాజు పల్లికి వెళుతుండగా తోటల చెరువుపల్లి నుండి పామూరుకు వెళుతున్న ఆటో వరుపుల పంచాయతీ పరిధిలోని కొటవర్ల పల్లి మలుపు వద్ద రెండు వాహనాలు ఎదురెదురుగా ఢీకొని ప్రమాదం చోటు చేసుకుంది. దాంతో తీవ్ర గాయాలైన రుద్రరాజు శ్రీనివాసులను 108 వాహనంలో చికిత్స నిమిత్తం ఉదయగిరి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం గుంటూరు ఓ ప్రయివేట్ వైద్యశాలకు తరలించారు.

కన్నుల పండుగగా రథోత్సవం

ప్రజాశక్తి-బుచ్చి రెడ్డిపాలెం : జిల్లాలో ప్రసిద్ధి చెందిన పుణ్యక్షేత్రాలలో ఒకటైన స్థానిక బుచ్చిరెడ్డిపాలెంలోని జొన్నవాడ గ్రామంలో పినాకిని నదీతీరాన కొలువుదీరిన శ్రీ మల్లికార్జున స్వామి సమేత కామాక్షితాయి బ్రహ్మోత్సవాలలో భాగంగా 9వ రోజు ఆదివారం రథోత్సవం ఘనంగా నిర్వహించారు. ఆలయ ఉత్సవ సేవా కమిటీ చైర్మన్ తిరుమూరు అశోక్ రెడ్డి మాట్లాడుతూ దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ఆదేశాల మేరకు వేమిరెడ్డి దంపతుల సహకారంతో ఉత్సవ కమిటీ చైర్మన్ కమిటీ సభ్యులతో కలిసి బ్రహ్మోత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నాం అన్నారు. సిఐ శ్రీనివాసుల రెడ్డి ఆధ్వర్యంలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా బందోబస్తు ఏర్పాటు చేసినందుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

సోలార్ విద్యుత్‌తో లాభదాయకం

సూపరింటెండెంట్ ఇంజనీర్ వి.విజయన్



ప్రజాశక్తి-నెల్లూరు

సోలార్ విద్యుత్‌తో అనవసరపు ఛార్జీలు లేకుండా వినియోగదారులు లాభదాయకంగా ఉంటారని సూపరింటెండెంట్ ఇంజనీర్ వి.విజయన్ పేర్కొన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం వినియోగదారుడి నుంచి విద్యుత్తు బిల్లులు వసూలు చేసే సమయంలో రకరకాల ఛార్జీల పేర్లుతో నగదు వసూలు చేస్తూ ప్రజలపై భారాలు మోపుతుంది. ఆ భారం నుంచి విద్యుత్తు వినియోగదారులకు విముక్తి కలిగించేందుకు కేంద్ర ప్రభుత్వం 'పిఎం సూర్య ఘర్ ముఫ్ట్ బిజిలీ యోజన' అనే కొత్త పథకాన్ని అమలు చేసేందుకు సిద్ధం అయింది. జిల్లా ప్రజలు ఆ పథకం ద్వారా లబ్ధి పొందాలంటే దరఖాస్తు ఏ విధంగా చేసుకోవాలి.. ఎంత ఖర్చు అవుతుంది.. ప్రభుత్వం ఎంత మేరకు సబ్సీడీ అందజేస్తుందో ఆయన మాటల్లోనే..

ప్రశ్న . పిఎం సూర్య ఘర్ ముఫ్ట్ బిజిలీ యోజన పథకంలో లబ్ధి పొందాలంటే దరఖాస్తు ఏ విధంగా చేసుకోవాలి.. దరఖాస్తుతోపాటు ఏయే పత్రాలు జత చేయాల్సి ఉంటుంది..?

జవాబు. ఆసక్తి కలిగిన ప్రజలు తమ దరఖాస్తును ప్లేస్టోర్‌లో అందుబాటులో ఉన్న PM-SURYAGHAR, QRTPM SURYAGHAR అను రెండు రకాల యాప్స్‌లో ఏదో ఒక డౌన్‌లోడ్ చేసుకొని దరఖాస్తులు చేసుకోవాలి. దరఖాస్తుతో పాటు ఆరు నెలల విద్యుత్తు బిల్లులను జత చేయాలి. ఈ పథకం వ్యక్తిగత నివాస, సమూహ గృహ కామన్ సర్వీసులకు వర్తిస్తుంది. దరఖాస్తు సమర్పించి డిస్కం క్లియరెన్స్ పొందిన తర్వాత వినియోగదారులు నమోదు చేసుకున్న విక్రేతల నుండి సోలార్ ప్లాంట్‌ను ఇన్‌స్టాల్ చేసుకోవాలి. పని పూర్తయిన తర్వాత వినియోగదారుడు నెట్ మీటర్ కోసం దరఖాస్తు చేసుకోవాలి. నెట్ మీటర్ అమర్చిన తర్వాత వినియోగదారుడు పోర్టల్‌లో బ్యాంకు ఖాతా వివరాలను అప్లోడ్ చేసుకోవాలి. సబ్సిడీ 30 రోజుల్లోగా చెల్లించబడుతుంది. ఒక కిలో వాట్ సోలార్ రూఫ్‌టాప్‌ను ఇన్‌స్టాల్ చేయడానికి అవసరమైన సుమారుగా పైకప్పు మీద 10 చదరపు మీటర్ల స్థలం ఉండాలి. ఒక కిలోవాటు రూఫ్‌టాప్ కెపాసిటీ కోసం సుమారు మూడు నుండి నాలుగు ప్యానెల్లు ఒక మీటర్ వెడల్పు 1.6 మీటర్స్ ఎత్తు కొలతలతో అమర్చబడ తాయి. వినియోగదారులు పైకప్పు యొక్క పటిష్టతను ధృవీకరించాలి. పై కప్పుపై చెట్ల లేదా భవనాలు ఛాయలు పడుతున్నాయో లేదో తనిఖీ చేసుకొని దరఖాస్తు చేసుకోవాలి.

ఇంటర్వ్యూ

ప్రశ్న. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 'పిఎం సూర్య ఘర్ ముఫ్ట్ బిజిలీ యోజన' పథకం జిల్లాలో అమలు చేస్తున్నారా. ప్రభుత్వం సబ్సిడీ ఎంత మొత్తం అందజేస్తుంది. సౌర విద్యుత్తు ఎన్ని యూనిట్లు ఉచితంగా వినియోగించుకోవచ్చు..?

జవాబు. కేంద్ర ప్రభుత్వం ఉచిత విద్యుత్తు యోజన పేరుతో రూ.75.021 కోట్ల నిధులతో సరికొత్త పథకాన్ని అమలు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ఆమోద ముద్ర వేసింది. ఈ పథకంలో ఇళ్లపై సౌరశక్తి ఫలకాలు అమర్చుకొనేందుకు ఉత్సాహం ఉన్న వారికి, విద్యుత్తు ఉత్పాదన సామర్థ్యాన్ని బట్టి ఇంటికి రూ.30వేల నుంచి రూ.78వేల వరకు సబ్సీడీ ఇస్తుంది. అదే సమయంలో సౌరశక్తి ఫలకాల నుంచి ఉత్పాదన అయిన విద్యుత్తులో నెలకు 300 యూనిట్లు వరకు ఉచితంగా వినియోగించుకోవచ్చు. మిగిలిన విద్యుత్తు ప్రభుత్వం తీసుకుంటుంది. కోటి ఇళ్లకు లబ్ధి చేకూర్చాలన్న లక్ష్యంతో ఈ ఏడాది ఫిబ్రవరి 13వ తేదీన ఈ పథకం అమలు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధమైంది. ఈ పథకం ద్వారా గృహాలకు విద్యుత్ వినియోగం సరాసరి నెలకు 150 యూనిట్లు ఉన్నవారు ఒక కిలో వాట్ నుంచి రెండు కిలో వాట్ వరకు సోలార్ రూఫ్‌టాప్ ప్లాంట్ కెపాసిటీ పెట్టుకుంటే వారికి రూ.30 వేల నుంచి రూ.60వేల వరకు సబ్సిడీగా అందజేస్తారు. 150 నుంచి 300 యూనిట్లు విద్యుత్ వినియోగం గలవారు రెండు నుండి మూడు కిలోమీటర్ల సోలార్ రూఫ్‌టాప్ ప్లాంట్ కెపాసిటీ పెట్టుకుంటే రూ.60వేల నుండి రూ.78వేల వరకు సబ్సిడీ పొందవచ్చు.

ప్రశ్న. ఈ పథకం వినియోగించుకోవడం ద్వారా వినియోగదారులకు ఏమేరకు ఉపయోగం ఉంటుంది..?

జవాబు : ఒక కిలోవాట్ సోలార్ రూఫ్‌టాప్ ప్యానెల్ నెలకు దాదాపు 125 యూనిట్లను ఉత్పత్తి చేస్తుంది కాబట్టి వినియోగదారుడు డిస్కామ్ నుండి కనీస విద్యుత్ బిల్లును పొందుతారు. సోలార్ రూఫ్‌టాప్ ప్యానెల్ సూర్యుని వేడిని పీల్చుకోవడం వల్ల ఇల్లు చల్లగా ఉంటాయి. రూఫ్‌టాప్ ప్యానెల్ చుట్టూ చల్లటి గాలి ఉంటుంది. వినియోగదారుడు ఐదు సంవత్స రాలు నుండి ఆరు సంవత్సరాల లోపల మూలధన వ్యయాన్ని తిరిగి పొందుతారు.



యాత్ర నిర్వహిస్తున్న సిపిఎం నాయకులు

సిపిఎం సమైక్యతా యాత్ర ప్రారంభం

ప్రజాశక్తి-కావలి

సిపిఎం రాష్ట్ర పిలుపుమేరకు సమైక్యత యాత్రలు ఆదివారం వైకుంఠపురం పెంకుల ఫ్యాక్టరీ వీధిలో ప్రారంభించారు. ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కార్యదర్శి పసుపులేటి పెంచలయ్య మాట్లాడుతూ పెహల్గామ్‌లో ఏప్రిల్ 26వ తేదీన పర్యాటకులపై టెర్రరిస్టులు కాల్పులు జరిపి, 26 మందిని బలికొన్నారని తెలిపారు. అందులో కావలికి చెందిన సోమిశెట్టి మధుసూదన్ రావు చనిపోయాడని ఆవేదన వ్యక్తం చేశారు. ఇది చాలా బాధాకరమన్నారు. 26మంది ప్రాణాలు బలి తీసిన ఉగ్రవాదులను పట్టుకోవడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందన్నారు. ఉగ్రవాదుల దాడిని ఖండించడంలో ప్రజానీకం ఐక్యత, సమైక్యత, స్ఫూర్తి దాయకమన్నారు. ఉగ్రవాదులు దేశంలో మతపరమైన విభజన తీసుకొనిరావడానికి ప్రయత్నిస్తున్నారన్నారు. ఈ ఉగ్రవాదుల దాడిని దేశ ప్రజలు సమైక్యంగా నిలబడి వారి పథకాన్ని వమ్ము చేశారని తెలిపారు. ఈరోజు ఈ కార్యక్రమం వైకుంఠపురం ప్రభుత్వ స్కూలు, జండా చెట్టు, పెంకుల ఫ్యాక్టరీ రోడ్డు, చెరువు కట్ట సంఘం ఏరియాలలో సిపిఎం కార్యకర్తలు ఇంటింటికి తిరిగి కర పత్రాలను పంచుతూ ప్రచారాన్ని కొనసాగించారు. ఈ కార్యక్రమంలో ఎం.రమణయ్య, సామేలు, నారాయణ, నాగమ్మ, సునీతతో పాటు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

టిడిపిలో చేరిన అమరా వేదగిరి

ప్రజాశక్తి-కావలి



వైసీపీ రాష్ట్ర వాణిజ్య ప్రధాన కార్యదర్శి, 33వ వార్డు మాజీ కౌన్సిలర్ అమరా వేదగిరి సుబ్బారాయుడు గుప్తా ఆదివారం కావలి శాసన సభ్యులు దగ్గుమాటి వెంకట కృష్ణారెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. వేదగిరికి కృష్ణారెడ్డి పసుపు కండువా కప్పి, పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా అమరావేదగిరి సుబ్బారాయుడు గుప్తా అనుచరులు, వార్డు ప్రజలు టిడిపిలో చేరగా, వారికి కండువాలు కప్పి, పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమం స్థానిక వాయినందన ప్రెస్‌వీధిలోని ఎ.ఎన్.ఆర్. కళ్యాణ మండపంలో టిడిపి సీనియర్ నాయకులు జ్వాలా సుబ్రహ్మణ్యం అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా టిడిపి నాయకులు గుత్తికొండ కిషోర్ బాబు, జి.రాజ్ కుమార్ చౌదరి, తటవర్తి వాసు, కండ్లగుంట మధుబాబు నాయుడు, పొట్లూరు శ్రీనివాసులు, పోతుగంటి శ్రీకాంత్, గాదంశెట్టి వేణుగోపాల్, బిజెపి నాయకులు అమరా వెంకట సుబ్బారావు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

నిత్యావసరాలు పంపిణీ

ప్రజాశక్తి-కావలి :



డిఆర్ విశ్వోదయ సేవాసమితి ఆధ్వర్యంలో కావలి వెంగళరావు నగర్‌లోని తమ కార్యాలయంలో 60 మంది నిరుపేద వృద్ధులకు రూ.60వేలు విలువ చేసే బియ్యం, నిత్యావసర సరుకులు ఉచితంగా పంపిణీ చేశారు. ముఖ్యఅతిథులుగా ప్రముఖ ఊపిరితిత్తుల నిపుణులు డాక్టర్ కె.శ్రీనివాసులు, ఎము కలు, కీళ్ళ నిపుణులు డాక్టర్ భానుప్రకాష్, ఊపిరితిత్తుల నిపుణురాలు డాక్టర్. భావన పాల్గొని మాట్లాడారు. ప్రముఖ ఊపిరితిత్తుల నిపుణులు డాక్టర్ కె.శ్రీనివాసులు ముఖ్యఅతిథిగా మాట్లాడుతూ విద్యాదాత, మానవతామూర్తి డి.ఆర్ పేరు మీదపేద వృద్ధులను ఆదుకుంటున్న వారి కుమారులు వినయ్ కుమార్ రెడ్డి, విద్యాధర్ కుమార్ రెడ్డిలకు అభినందనలు తెలిపారు. మంచి విద్యతోపాటు, సమాజానికి సేవ చేయడం గొప్ప విషయమని, కార్యక్రమంలో విద్యార్థులను కూడా భాగస్వాములను చేస్తూ వారిలో కూడా సామాజిక స్పృహ, సేవాభావం నింపడం బహుప్రశంసనీయమన్నారు. తాను విశ్వోదయ, జవహర్ భారతి పూర్వ విద్యార్థి అయినందుకు గర్వంగా ఉందన్నారు. ఎముకలు, కీళ్ళ నిపుణులు డాక్టర్ భానుప్రకాష్, ఊపిరితిత్తుల నిపుణురాలు డాక్టర్ భావన మాట్లాడుతూ డి.ఆర్. విశ్వోదయ సేవాసమితి సమాజానికి గొప్ప సేవచేస్తుందన్నారు. వృద్ధులు వేసవిలో తీసుకోవలసిన జాగ్రత్తలు తెలిపారు. కార్యక్రమంలో విశ్వోదయ రెక్టార్ దొడ్ల వినయ్ కుమార్ రెడ్డి, సేవాసమితి డైరెక్టర్ కూనం తాతిరెడ్డి, సభ్యులు నల్లూరు రామకృష్ణ, సతీష్ సింగ్, తదితరులు పాల్గొన్నారు.

టిడిపి మండలాధ్యక్షుడిగా గంగాధర్



ప్రజాశక్తి-మర్రిపాడు : తెలుగుదేశం పార్టీ మర్రిపాడు మండల అధ్యక్షునిగా డిసిపల్లి గ్రామానికి చెందిన దేవరాల గంగాధర్‌యాదవ్ ను దేవాదాయ శాఖమంత్రి ఆనం రామ నారాయణ నియమించారు. సౌమ్యుడు, మృధుస్వభావి, అందరికి అందుబాటులో ఉంటూ, పార్టీకి చేసిన సేవలను గుర్తించి మంత్రిని ఆయనను కన్వీనర్‌గా నియమిం చారు. అనంతరం ఆయన మంత్రిని కలసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో పార్టీ శ్రేణులను ఏకతాటిపైకి తీసుకువచ్చి పార్టీకి పూర్వవైభవం తెచ్చి పార్టీ బలోపేతానికి అహర్నిశలు కృషి చేస్తానన్నారు. ఆయనకు మండల నాయకులు, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలియజేశారు.



పరామర్శిస్తున్న ఎంఎల్‌సి చంద్రశేఖర్‌రెడ్డి

దామిశెట్టి కుటుంబ సభ్యులకు ఎంఎల్‌సి పరామర్శ

ప్రజాశక్తి-కావలి

నెల్లూరు జిల్లా కావలిలో వైఎస్‌ఆర్‌సిపి స్టేట్ ఇంటలెక్చువల్ ఫోరం జనరల్ సెక్రెటరీ దామిశెట్టి సుధీర్ నాయుడు తండ్రి దామిశెట్టి శ్రీనివాస నాయుడు ఇటీవల పరమపదించడంతో వారి కుటుంబ సభ్యుల్ని ఎంఎల్‌సి పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ఆదివారం పరామర్శించారు. ఈ సందర్భంగా శ్రీనివాస నాయుడితో తనకున్న అనుబంధాన్ని చంద్రశేఖర్ రెడ్డి గుర్తు చేసుకున్నారు. దామిశెట్టి శ్రీనివాస నాయుడు డి.బి.ఎస్. ఇంజనీరింగ్ కళాశాల స్థాపించి. విద్యా రంగానికి ఎన్నో సేవలు చేశారన్నారు. అలానే రాజకీ యంగా అనేక ఉన్నత పదవులు అధిరోహించి ఆ పదవులకే గౌరవాన్ని తెచ్చిన వ్యక్తి అన్నారు. రెడ్‌క్రాస్ పరంగా కూడా వారి సేవలు నిరుపమానమని తెలిపారు.

పేదలకు ఇళ్ల స్థలాలు పంపిణీ

ప్రజాశక్తి-ముత్తుకూరు



మాట్లాడుతున్న మంగళ పుల్లయ్య

మండలంలోని నేలటూరు హరిజనవాడలో సిపిఎం ఆధ్వర్యంలో ఆనాడు 1975లో ఇంటి స్థలాల కోసం 7 ఎకరాల సోలా గుంట్ల భూమిని కేటాయించారని, ఆ భూమిని ఆదివారం వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మంగలి పుల్లయ్య, సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు గొగుల శ్రీనివాసులు, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు గడ్డం అంకయ్య పాల్గొని 100 మందికి 23 అంకణాలు చొప్పున సోలగుంట్ల భూములను ఇళ్ల స్థలాలకు పంపిణీ చేశారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.పుల్లయ్య మాట్లాడుతూ ఆనాడు నేలటూరి గ్రామ ప్రజలు సిపిఎం ఆధ్వర్యంలో అనేక భూ పోరాటాలు నడిపి భూములు సాధించుకున్నారన్నారు. ఆ భూముల్లోనే మిగిలి ఉన్న 7 ఎకరాల భూమిని ఈరోజు ఇళ్ల స్థలాలకు పేదలందరు ఐక్యమై పంపిణీ చేసుకోవడం జరిగింది భవిష్యత్తులో కూడా మీరందరూ ఐక్యమై ఈ ఇళ్ల స్థలాలకు పట్టాలు వచ్చేంతవరకు పోరాడాలని ఈ ప్రాంతంలో ఏర్పాటైన పరిశ్రమల్లో స్థానికులకు రిజర్వేషన్ ప్రకారం ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని ఆనాడు పోరాటం నడిపిన పెడ కాల చెన్నయ్య ఆశయాలను ముందుకు తీసుకో పోవాలని వారు కోరారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గోగుల శ్రీనివాసులు మాట్లాడుతూ ఈ భూమిని పేదలందరూ సమానంగా పంచుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. రాబోవు రోజుల్లో నేలటూరు గ్రామాన్ని సురక్షిత ప్రాంతానికి తరలించాలన్నారు. యువకులు ఐక్యంగా ముందుకొచ్చి ఈ గ్రామ పాతతరం నాయకులు చేసిన అనేక పోరాటాలను ముందుకు తీసుకెళ్తారని వారు తెలియజేశారు. సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు గడ్డం అంకయ్య మాట్లాడుతూ గతంలో పెడతాల చెన్నయ్య నాయకత్వంలో నేలటూరు పైనాపురం వరకైపూడి మామిడిపూడి గ్రామాలలో కమ్యూనిస్టు పార్టీని ఏర్పాటు చేసి పేదల కోసం కూలి పోరాటాలు భూ పోరాటాలు నడిపి అనేక నిర్బంధాలను ఎదుర్కొని ప్రజల్ని చైతన్య పరచడం జరిగింది భవిష్యత్తులో నేలటూరు గ్రామాన్ని తరలించేంత వరకు నెలకు కట్ట బియ్యం 2500 రూపాయల నగదును నేలటూరు హరిజనవాడ గ్రామస్తులకు చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న వారు నేలటూరి గ్రామ ప్రజలు సిపిఎం శాఖ కార్యదర్శి కల్తూర్ నాగరాజు, పెదకాల సీనయ్య, సికిరి ఆదిశేషయ్య, గోడమల్లి కొండయ్య, బద్వేల్ వెంకటేశ్వర్లు, గోడ భాస్కర్, దారా వెంకటేశ్వర్లు, పెడకాల శ్రీహరి, పీ కోటి, తదితరులు పాల్గొన్నారు.

కాంట్రాక్టు కార్మికులను రెగ్యులర్ చేయాలి

ప్రజాశక్తి ఆత్మకూరు అర్బన్



మాట్లాడుతున్న యుఇఇయు జిల్లా అధ్యక్షులు సుధాకర్

విద్యుత్ సంస్థలో పని చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులందరినీ రెగ్యులర్ చేయాలని యుఇఇయు ఎపిఎస్‌పిడిసిఎల్ జిల్లా కార్యదర్శి జాకీర్ హుస్సేన్, అధ్యక్షులు సుధాకర్ అన్నారు. ఆదివారం ఆత్మకూరు పట్టణంలోని చెర్లో రమణారెడ్డి భవనంలో యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ (యుఇఇయు) ఆత్మకూరు డివిజన్ మూడవ మహాసభ నిర్వహిం చారు. కార్యక్రమంలో యుఇఇయు ఎపిఎస్‌పిడిసిఎల్ కార్యదర్శి జాకీర్ హుస్సేన్, యుఇఇయు జిల్లా అధ్యక్షులు యు.సుధాకర్ రావు, ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ విద్యుత్ సంస్థలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులందరినీ రెగ్యులర్ చేయాలని, గ్రేడ్ -2 జెసిఎంలు పని చేస్తున్న వారిని ఎపిఎస్‌పిడిసిఎల్ రూల్స్ వర్తింపజేసి ఎసిఎంలుగా ప్రమోషన్ ఇవ్వాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిఐటియు మండల అధ్యక్షులు నాగయ్య, జిల్లా రైతు సంఘం నాయకులు గంట లక్ష్మీపతి, సిఐటియు మండల ఉపాధ్యక్షులు డేవిడ్ రాజు, యుఇఇయు నెల్లూరు రూరల్ డివిజన్ కార్యదర్శి పి.పెంచల ప్రసాద్, యుఇసిడబ్ల్యుయు రాష్ట్ర నాయకులు సుమన్, జెసిఎం జి వి -2 జిల్లా నాయకులు సునీల్, ప్రసన్న, యుఇఇయు నెల్లూరు టౌన్ డివిజన్ అధ్యక్షులు లక్ష్మీపతి పాల్గొనే మాట్లాడారు ఈ సమావేశానికి యుఇఇయు రాష్ట్ర నాయకులు కొండమూరి హజరత్తయ్య, యుఇఇయు ఆత్మకూరు డివిజన్ అధ్యక్షులు విజయరామిరెడ్డి అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహించారు. సిఐటియు జిల్లా నాయకులు జి వి శివప్రసాద్ మాట్లాడారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకొన్నారు. గౌరవ అధ్యక్షులుగా జి.శివప్రసాద్, వర్కింగ్ ప్రెసిడెంట్ కొండమూరి హజరత్తయ్య, డివిజన్ అధ్యక్షులు సిహెచ్ ఓంకారం, ప్రధాన కార్యదర్శి ఎస్.జయరామిరెడ్డి, కోశాధికారి ఎస్.కె మస్తాన్, మహిళా కార్యదర్శి కే శాంతి, ఆర్గనైజింగ్ సెక్రటరీ సిహెచ్ నరసింహారెడ్డి, ప్రచార కార్యదర్శి వై.రమణారెడ్డి, సహాయ కార్యదర్శులు ఎన్.చినబాబు, ప్రభాకర్, పి.హరి, ఎ.మహేష్, ఎం.ప్రతాప్, ఉపాధ్యక్షులు పి విజయ, హరీష్, టీ.పెంచలరావు, అంకయ్య, కె.ప్రసాద్ లను ఎన్నుకున్నారు.



జెవివి ఆధ్వర్యంలో 'ర్యాంకర్స్ డే'

ప్రజాశక్తి-కావలి

కావలి పట్టణ జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం కావలి పట్టణంలోని రవి నర్సింగ్ హోమ్ వద్ద కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఇటీవల వెల్లడించిన పదవ తరగతి ఫలితాలలో కావలి పట్టణంలోని ఏ హాస్టల్లోనైతే అత్యధిక మార్కులతో ప్రథమ, ద్వితీయ ర్యాంకులు సాధించిన విద్యార్థులకు, అదేవిధంగా కావలి పట్టణ స్థాయిలో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు, అదే విధంగా కావలి పట్టణంలో ఇంటర్ సెకండియర్ (ఫైనల్ ఇయర్)లో బైపిసి, ఎంపిసి, సిఇసి (ఆర్ట్స్) సబ్జెక్టుల్లో ప్రథమ ద్వితీయ స్థానాలు సాధించిన విద్యార్థులకు కావలి పట్టణ జెవివి శాఖ తరపున నగదు ప్రోత్సాహక బహుమతులు అందించడానికి కార్యవర్గం తీర్మానించారు. అదేవిధంగా రాబోయే నీట్, ఎంసెట్, పోటీపరీక్షల్లో అత్యధిక మార్కులతో ర్యాంకులను సాధించిన విజేతలను కూడా జెవివి సత్కరించడానికి తీర్మానించారు. కావలి పట్టణ జనవిజ్ఞాన వేదిక గౌరవాధ్యక్షులు డాక్టర్ బెజవాడ. రవికుమార్, కోశాధికారి టి.సుబ్బరామశర్మ, జిల్లా జెవివి ఉపాధ్యక్షులు పి.జానకిరామ్, జెవివి పట్టణ ఉపాధ్యక్షులు కందికట్టు. నారాయణ, శ్రీకర్ల.వెంకయ్య, కె.హరి నారపరెడ్డి, సంయుక్త కార్యదర్శులు గాదిరెడ్డి. మురళీకృష్ణ, ఎం.వి.న్. ప్రసాదరావు, కె.జాన్ తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక

ప్రజాశక్తి-కావలి



కావలి పట్టణంలో ని పెన్షనర్స్ భవనంలో ఆదివారం స్థానిక ఎబియం. స్కూల్‌లో చదివిన ఎస్ఎస్‌సి -1984 పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అప్పుడు విద్య నేర్పిన గురువులైన తెలుగు టీచర్ టి.వి.శేషయ్య, ఇంగ్లీష్ టీచర్ డి.సుగుణమ్మ, హిందీ టీచర్ ఏ.సత్య కుమారి హాజరయ్యారు. ఈ సందర్భంగా టీచర్స్, విద్యార్థులు ఆనాటి విద్యాస్మృతులు గుర్తు చేసుకున్నారు. అనంతరం ముగ్గురు టీచర్స్‌ను వారి దగ్గర చదివిన విద్యార్థులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో సుమారు 40 సంవత్సరాల క్రితం చదివిన స్మృతులను గుర్తుకు తెచ్చుకుంటూ ఎబియం స్కూలులో చదివిన విద్యార్థులు అందరూ కూడా ఏదో ఒక రంగంలో ఉన్నామని, ఇది గురువుల, తల్లిదండ్రుల బలమైన పునాది అని అక్కడకు హాజరైన విద్యార్థులు ముక్త కంఠంతో తమ తమ అభిప్రాయాలను తెలిపారు. కార్యక్రమంలో ఉన్నత ఉద్యోగాలు పొందిన ఖమ్మం జిల్లా అడిషనల్ ఎస్పి విజయ బాబు, విజయవాడ పోలీసు కమిషనరేట్‌లో పని చేస్తున్న ఎసిపి బి.మోజస్ పాల్, వింజమూరు ఎస్‌బిఐ బ్యాంకు మేనేజర్ వై.రామకృష్ణను ఘనంగా తోటి చదువుకున్న విద్యార్థులు సత్కరించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థుల అయిన యం.శ్రీనివాసులు, భాస్కర్, విలియం బూత్, రవికుమార్, నిజాముద్దీన్, సుగ్రీవులు, సాయిప్రసాద్, కొండా రెడ్డి, సుబ్బారాయుడు, వై.శ్రీనివాసరావు, శ్రీధర్, రామ మోహన్, రాములు, మాచర్ల, సుధాకర్, నారాయణ, సింగర్, ప్రభుదాస్, టి.ప్రకాశం, శివకుమార్, నారాయణ రావు, రవికుమార్, తిరుమల, శైలజ, నారాయణమ్మ, మేరి, తదితర విద్యార్థులు పాల్గొని ఘనంగా కలయిక కార్యక్రమం నిర్వహించారు.

ఆత్మీయ సమావేశం

ప్రజాశక్తి-నెల్లూరు



రూరల్ ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, రాష్ట్ర టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి ఆదేశాలమేరకు 25వ డివిజన్ అధ్యక్షులు బి.శేషు యాదవ్ ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశానికి ముఖ్య అతిథిగా 21, 22, 25, డివిజన్‌ల కోక్లస్టర్ ఇన్‌ఛార్జిగా నియమితులైన పిగిలాం నరేష్, 25వ డివిజన్ కార్పొరేటర్ బద్దెపూడి నరసింహ గిరి విచ్చేశారు. ఈ కార్యక్రమానికి బూత్ కన్వీనర్లు బూత్ కోకన్వీనర్లు ముఖ్య నాయకులు డివిజన్ బూత్ కమిటీ సభ్యులు, డివిజన్ యూనిట్ ఇన్‌ఛార్జ్‌లు పాల్గొన్నారు. నూతనంగా నియామతులైన కోక్లస్టర్ ఇన్‌ఛార్జ్ పిగిలాం నరేష్‌ని డివిజన్ కార్పొరేటర్ బద్దెపూడి నరసింహ గిరి, డివిజన్ అధ్యక్షులు శేషు యాదవ్ సన్మానించారు. కార్యక్రమంలో పిగిలాం నరేష్ మాట్లాడుతూ అందరూ కలసికట్టుగా పనిచేసి పార్టీని బలోపేతం చేయాలని 27,28,29 తేదీలలో జరగబోవు మహానాడుకు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. డివిజన్ కార్పొరేటర్ నరసింహ గిరి మాట్లాడుతూ రెండు కోట్ల పది లక్షల అభివద్ధి కార్యక్రమాలు జరిగాయని, ఇంతటి అభివృద్ధికి సహకరించిన రూరల్ ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డికి రాష్ట్ర నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. డివిజన్ అధ్యక్షులు శేషు యాదవ్ మాట్లాడుతూ మన డివిజన్‌లో అందరూ కలసికట్టుగా పనిచేసి ఎంఎల్ఎ అయిన కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డికి, రాష్ట్ర నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డికి మంచిపేరు తేవాలని కోరారు. కార్యక్రమంలో డివిజన్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



వైభవంగా ముగిసిన తిరునాళ్లు

ప్రజాశక్తి-మర్రిపాడు

మండలంలోని సింగనపల్లి పంచాయతీ తిమ్మానాయుడుపేట గ్రామంలో మహాలక్ష్మమ్మ కంప తిరునాళ్ళను ఆదివారం ఘనంగా నిర్వహించారు. గత మూడు రోజుల నుంచి గ్రామంలోని గ్రామ దేవతకు ప్రత్యేక పూజలు చేసిన అనంతరం చివరి రోజు పొంగళ్ళు పొంగించి నైవేద్యాలు సమర్పించారు. ఈ తరుణంలో కంపను తొక్కే భక్తులు ఉపవాసం ఉండి జాలి కంపపై తమ కోర్కెలు నెరవేర్చమని కోరుతూ కంపపై బోర్లున దొర్లారు. ఈ తిరునాళ్లను చూసేందుకు వేలాది సంఖ్యలో భక్తులు హాజరయ్యారు.